క్లుప్తంగా

ఉరుసు మహోత్సవాలు ప్రారంభం



గంధం ఊరేగింపు నిర్వహిస్తున్న ముజావర్లు

ఏలూరు (ఆర్ఆర్‌పేట) : స్థానిక కుండీ సెంటర్‌లోని హజరత్ మౌలా అలీ ముష్కిల్ కుష మహాత్ముని ఆస్థాన (గొలుసుల పంజా) ఉరుసు మహోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం ఖుర్‌ఆన్ గ్రంథపారాయణం చేసి ఉదయం 10 గంటలకు మహాత్ముని జెండాను ఆవిష్కరించారు. రాత్రి గొలుసుల పంజా నుంచి మహాత్ముని సంధల్ షరీఫ్ (గంధం) ఊరేగింపు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. రాత్రి 9 గంటలకు దరూద్ సలాం, ఫాతెహాఖానీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి దీపారాధన కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గొలుసుల పంజా వంశపారంపర్య ముజావర్లు ఎండీ వజీర్ అలీ, ఎండీ గాలబ్ అలీ, ఎండీ మౌలా అలీ, ఎండీ ఖాదర్ అలీ, ఎండీ నాసర్ అలీ, ఎండీ మున్వర్ అలీ, ఎండీ షాహేద్ అలీ, ఎండీ ఖాజా అలీ, నగరంలోని పలువురు ముస్లిం ప్రముఖులు, హిందువులు పాల్గొన్నారు.

హెల్మెట్ తప్పనిసరి



వాహనచోదకులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట) : వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ వినియోగం తప్పనిసరని రవాణా తనిఖీ అధికారులు అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక పాత బస్టాండ్ సమీపంలో రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాహనాలు నడిపే సమయంలో ఇన్సూరెన్స్, పొల్యూషన్, రిజిస్ట్రేషన్ పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని అధికారులు సూచించారు. రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రవాణా తనిఖీ అధికారులు అజ్మీర బాబు, ఎండీ జమీర్, ఎస్ జగదీష్ బాబు, జీ.స్వామి, వైఎస్‌వీ కళ్యాణి, ఇ.నరేంద్రబాబు, డి.ప్రజ్ఞలతో పాటు వాహన చోదకులు పాల్గొన్నారు.


జీజీహెచ్‌లో పారిశుద్ధ్యం అధ్వానం

- డ్రైయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తం
- మురుగునీటి పారుదలలేక దుర్గంధం
- టాయిలెట్స్ వ్యర్థాలు వెళ్లే పైపులకు లీకేజీ

ఏలూరు టౌన్: ఏలూరు సర్వజన ఆసుపత్రిలో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. కూటమి ప్రభుత్వంలో ఏలూరు జీజీహెచ్ నిర్వహణపై పర్యవేక్షణ కొరవడింది. బోధనాసుపత్రిగా వర్గోన్నతి పొందినా ప్రయోజనం లేదనే చెప్పాలి. ఒకవైపు సర్కారు స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ పేరిట కార్యక్రమాలు చేస్తూ హడావుడి చేస్తుండగా, మరోవైపు జిల్లా ప్రజలకు వైద్య సేవలు అందించే సర్వజన ఆసుపత్రిలో స్వచ్ఛమైన గాలిని పీల్చుకునే పరిస్థితి లేదు. అనారోగ్యంతో హాస్పిటల్‌కు వస్తే ఇక్కడ పారిశుద్ధ్యం దారుణంగా ఉందని రోగులు, సహాయకులు వాపోతున్నారు. ప్రతిరోజూ జీజీహెచ్‌కు 900 నుంచి 1400 మంది ప్రజలు వివిధ ప్రాంతాల నుంచి వైద్యం కోసం వస్తుంటారు. ఇక ఇన్‌పేషెంట్లు, సహాయకులు ఇలా వందలాదిమంది ప్రజలు హాస్పిటల్‌కు వస్తుంటారు.

ముక్కుమూసుకోవాల్సిందే!


ఏలూరు జీజీహెచ్ చుట్టూ డ్రైయినేజీ వ్యవస్థ అత్యంత దారుణంగా మారి దుర్గంధం వెదజల్లుతోంది. సర్కారు దవాఖానా అంటేనే ముక్కుపుటాలు అదిరేలా దుర్గంధం వెదజల్లుతుందనే అభిప్రాయాన్ని నిజం చేస్తూ శానిటేషన్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని రోగులు, వారి సహాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హాస్పిటల్ చుట్టూ డ్రైయినేజీలో మురుగునీటి పారుదల లేక నీరు ఎక్కడికక్కడ నిలిచిపోతుంది. హాస్పిటల్ టాయిలెట్స్‌లోని మురుగునీరు వెళ్లే పైపులు పగిలిపోయి నీరు కారుతున్నాయి. ఐనా శానిటేషన్ నిర్వహణపై హాస్పిటల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.



ఏలూరు జీజీహెచ్‌లో డ్రైయినేజీ ఇలా



డ్రైయిన్‌లో నిలిచిన మురుగునీరు



జీజీహెచ్‌లో అధ్వానంగా డ్రైయినేజీ

డ్రైయినేజీ వ్యవస్థను మెరుగుపర్చాలి



ఏలూరు జీజీహెచ్‌లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం ఏడు నెలలుగా నిర్వహణ అధ్వానంగా మారింది. పేదలకు వైద్యాన్ని దూరం చేసిన ప్రభుత్వం కనీసం స్వచ్ఛమైన పరిసరాలను కల్పించలేని దుస్థితిలో ఉంది. అధికారులు స్వచ్ఛ ఆంధ్ర అంటూ హడావుడి చేయటం తప్ప ప్రజలకు ఉపయోగం ఏమీ లేదు. ప్రజలు అనారోగ్యంతో హాస్పిటల్‌కు వస్తే సరైన సౌకర్యాలు కల్పించలేని స్థితిలో ఉండటం దారుణం. ఇప్పటికైనా జీజీహెచ్ అధికారులు దృష్టి సారించి మెరుగైన సదుపాయాలు కల్పించాలి.

– మున్నుల జాన్‌గురునాథ్, వైఎస్సార్ సీపీ జిల్లా అధికారప్రతినిధి

దోమలకు నిలయం

ఏలూరు బోధనాసుపత్రిలోని డ్రైయినేజీ వ్యవస్థ దోమలు వృద్ధికి నిలయంగా మారింది. హాస్పిటల్‌లోకి వెళ్లే ప్రధాన మార్గం వైపు డ్రైయినేజీ దారుణంగా తయారైంది. చిన్నపాటి వర్షం పడితే చాలు చెరువులా మారి రోడ్డుపైకి మురుగునీరు చేరుతుంది. ఇక పైపు లైన్లు ఎక్కడ చూసినా పగిలిపోయి ఉన్నాయి. రోగులతో పాటు సహాయకులు సైతం దోమకాటు వల్ల అనారోగ్యం బారినపడే దుస్థితి నెలకొంది. హాస్పిటల్ వైద్య అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.



హాస్పిటల్‌లోకి వెళ్లే మార్గంలో పైప్‌లైన్ దుస్థితి

పొగాకు వ్యాపారికి నివాళి



రమణరావుకు నివాళులర్పిస్తున్న నాయకులు

ఏలూరు టౌన్ : ఏలూరు నగరానికి చెందిన పొగాకు వ్యాపారి తిరండి రమణరావు మృతి చెందారు. తంగెళ్లమూడిలోని ఆయన స్వగృహం వద్ద రమణరావు మృతదేహం వద్ద వైఎస్సార్ సీపీ ఏలూరు సమన్వయకర్త మామిళ్లపల్లి జయప్రకాష్ పూలమాలలు ఉంచి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు నెరుసు చిరంజీవి, జిల్లా అధికార ప్రతినిధి మున్నుల జాన్‌గురునాథ్, ఏలూరు నగర అధ్యక్షులు గుడిదేశి శ్రీనివాసరావు, బీసీ సెల్ రాష్ట్ర నాయకులు కిలాడి దుర్గారావు, స్థానిక నాయకులు ఉన్నారు.

డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ



డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించిన కలెక్టర్ వెట్రిసెల్వి

ఏలూరు(మెట్రో): వ్యవసాయ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ప్రచురించిన ప్లాంట్ డాక్టర్స్ డైరీ, క్యాలెండర్లను కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆవిష్కరించారు. స్థానిక కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి షేక్ హబీబ్ బాషా జిల్లా వ్యవసాయ అధికారుల సంఘం నాయకులు గౌరవ అధ్యక్షుడు బుజ్జి బాబు, జిల్లా ప్రెసిడెంట్ వెంకటేష్, సెక్రటరీ పవన్ కుమార్, జిల్లా సభ్యులు వెంకటమణి, చెన్న కేశవలు, ప్రవీణ్ కుమార్, చెన్నారావు, సుబ్బారావు, శైలజ, ఉష పాల్గొన్నారు.

ప్రయాణ సమయాల్లో అప్రమత్తత అవసరం



మాట్లాడుతున్న ఏఎంవీఐ జగదీష్‌బాబు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): రోడ్డుపై ప్రయాణించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని ఏఎంవీఐ జగదీష్ బాబు సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా శనివారం ఏలూరు ఆర్టీసీ డిపో గ్యారేజీలో రవాణా శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీష్ బాబు మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించేటప్పుడు అనేక జాగ్రత్తలతో ప్రయాణించాలని, హెల్మెట్ ఖచ్చితంగా ధరించాలని, 15 నుంచి 25 ఏళ్లలోపు యువకులు లేదా యువతులకు వాహన వేగ నియంత్రణపై అవగాహన ఉండదన్నారు. ప్రమాదం జరిగితే తల్లిదండ్రులు జీవితాంతం బాధపడతారని లైసెన్స్‌లేని ప్రయాణం నేరమని వివరించారు. ఏఎంవీఐ ప్రజ్ఞ మాట్లాడుతూ డ్రైవింగ్‌పై పూర్తి అవగాహన, రోడ్డుపై పూర్తి అవగాహన అవసరమని చెప్పారు. ఎంవీఐ జి.ప్రసాదరావు మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్లు బస్సులు నడపటంలో అనేక జాగ్రత్తలు తీసుకుంటారని, అయినా రోడ్డు మీద ప్రయాణించే వారి వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పారు. రూ.కోట్లు ఉన్నా ఒక్కసారి ప్రాణం పోతే తిరిగిరాదని వివరించారు. శీతాకాలంలో మంచులో ప్రయాణించేటప్పుడు ఎదుటి వాహనాలకు దూరం పాటించాలని సూచించారు. మానవ శరీర భాగాలు సున్నితంగా ఉంటాయని, ఒకసారి ప్రమాదం జరిగితే జీవితాంతం బాధపడాల్సి వస్తుందని, ఆ నష్టాన్ని ఎవరు పూడ్చలేరని అన్నారు. కార్యక్రమంలో ఏలూరు డిపో మేనేజర్ బి.వాణి, ఏఎంటీ జి.మురళి, ఎంఎఫ్ ఐ.ప్రేమ్ కుమార్, ఎస్టీఐ కె.కుమారి, పీఆర్‌ఓ కేఎల్‌వీ నరసింహం, కార్మికులు పాల్గొన్నారు.

జిల్లాను పరిశుభ్రంగా ఉంచుదాం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఏలూరు జిల్లాను ప్రజల సహకారంతో సుందరంగా, పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి సూచించారు. శనివారం స్థానిక పాత బస్టాండు ఆవరణలో స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్ కార్యక్రమం ప్రారంభమైంది. కలెక్టర్ వెట్రిసెల్వి, జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్యే బడేటి చంటి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు. చీపుర్లు చేతబట్టి బస్టాండ్ ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. మొక్కలు నాటారు. మానవహారంగా ఏర్పడి స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛదివాస్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా ఒక్కో నెలలో ఒక్కో థీమ్‌తో కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. పల్లెలు, పట్టణాల్లోనూ పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఆవరణలో..

ఏలూరు(మెట్రో): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన స్వచ్ఛఆంధ్ర – స్వచ్ఛదివాస్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. కలెక్టరేట్ ఆవరణలో డీఆర్‌ఓ వి.విశ్వేశ్వరరావు, కలెక్టరేట్ ఏఓ నాంచారయ్య, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛఆంధ్ర – స్వచ్ఛదివాస్ కార్యక్రమాన్ని ఏలూరు జిల్లా అంతటా మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలన్నారు.



స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ వెట్రిసెల్వి

మల్కాపురంలో పరిసరాల శుభ్రత

ఏలూరు రూరల్ : పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరిలోనూ అవగాహన పెరగాలని డీపీఓ కొడాలి అనురాధ అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మల్కాపురంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ శ్రీలత, సర్పంచ్ పత్యాల సునీత, కార్యదర్శి జగదీష్‌తో పాటు సచివాలయం, పారిశుద్ధ్య సిబ్బంది రోడ్లు, స్థానిక కమ్యూనిటీహాలు పరిసరాలను శుభ్రం చేశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.

ఆర్టీసీ లైసెన్స్ పోర్టర్స్ సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న వేముల రాంబాబు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఆర్టీసీ సంస్థలో కార్గో విభాగం అభివృద్ధికి నిరంతరం లైసెన్స్ పోర్టర్స్ శ్రమిస్తున్నారని, వారి సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని లైసెన్స్ పోర్టర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వేముల రాంబాబు డిమాండ్ చేశారు. ఆర్టీసీ లైసెన్స్ పోర్టర్స్ సర్వసభ్య సమావేశం స్థానిక కొత్త బస్టాండ్‌లో యూనియన్ గౌరవాధ్యక్షులు ఉప్పులూరి హేమశంకర్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. రాంబాబు, సీపీఐ నేత డేగా ప్రభాకర్, ఏఐటీయూసీ నేత బండి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి కంకిపాటి బుచ్చి బాబు మాట్లాడారు. ఈ సందర్భంగా ఏలూరు శాఖ నూతన కమిటీని రాంబాబు ప్రతిపాదించగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అధ్యక్షులుగా తమ్మిశెట్టి రమణయ్య, కార్యదర్శిగా గుంజే శ్రీను ఎన్నికయ్యారు. సమావేశంలో లైసెన్స్ పోర్టర్స్ యూనియన్ సభ్యులు దాశిపల్లి కోటయ్య, గుంజె నాగరాజు, గుంజె వెంకటేష్, దాశిపల్లి ఆదినారాయణ, వేముల శీను, దాచుపల్లి ఎర్రయ్య, గుంజే నరేష్, తురక బక్కయ్య, వేముల చిన్ని, చంద్రగిరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సప్తాహాలు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక రామచంద్రరావుపేట వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో డిసెంబర్ 28 నుంచి నిర్వహిస్తున్న శ్రీవారి త్రిసప్తాహ బ్రహ్మోత్సవాలు శనివారం ముగిశాయి. శనివారం ఉదయం స్వామి వారికి సుప్రభాత సేవ, నిత్యార్చన, విష్ణు సహస్రనామ పారాయణ నిర్వహించారు. స్వామివారికి విశేష అలంకరణ చేశారు. ఉదయం 10 గంటల నుంచి స్వామి వారి నిత్య కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. సాయంత్రం నగరానికి చెందిన ఎ.జయలక్ష్మి శిష్య బృందం నిర్వహించిన భక్తి సంగీత కచేరి భక్తులకు వీనులవిందు చేసింది. సాయంత్రం స్వామి వారికి దర్బారు సేవ నిర్వహించారు. రాత్రి 8 గంటలకు శ్రీవారికి విశేష ఆరాధన, వేద పఠనం, వేద ఆశీర్వచన కార్యక్రమాలు, శ్రీవారి పవళింపు సేవ భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు – జీడిమెట్ల వయా ఖమ్మం (ఇంద్ర)	21.15	00
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ (ఇంద్ర)	21.00	00
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	00
ఏలూరు – బీహెచ్‌ఈఎల్ (స్టార్ లైనర్ నాన్‌ఏసీ స్లీపర్)	22.30	00
ఏలూరు – బీహెచ్‌ఈఎల్ (ఇంద్ర)	22.30	35
ఏలూరు – తిరుపతి (ఇంద్ర)	19.00	14

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు – బీహెచ్‌ఈఎల్	21.45	4820	00
ఏలూరు – బీహెచ్‌ఈఎల్	21.15	4822	01
ఏలూరు – బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	00
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	00
ఏలూరు–బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	20.30	4800	02
ఏలూరు – బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	00
ఏలూరు – ఈసీఐఎల్	22.30	4814	00
ఏలూరు – తిరుపతి	16.00	4830	22

వైఎస్సార్ సీపీతోనే పేదలకు భరోసా



శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న రాజా, జాన్ గురునాథ్



శ్రీనివాసరావును అభినందిస్తున్న వైఎస్‌వీ శివరావు



శ్రీనివాసరావును అభినందిస్తున్న అట్టాడ రామకృష్ణ, ఉత్తరవెల్లి శ్రీను

ఏలూరు టౌన్: వైఎస్సార్ సీపీ హయాంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజలకు సంక్షేమ పాలన అందించారని ఆపార్టీ ఏలూరు నగర అధ్యక్షుడు గుడిదేశి శ్రీనివాసరావు అన్నారు. నగర అధ్యక్షులుగా ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయన్ని వైఎస్సార్ సీపీ ఏలూరు జిల్లా ఉపాధ్యక్షుడు, వ్యాపారవేత్త అంబికా రాజా, జిల్లా అధికార ప్రతినిధి మున్నుల జాన్‌గురునాథ్, బీసీ సెల్ రాష్ట్ర నాయకులు కిలాడి దుర్గారావు శనివారం కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. శ్రీనివాసరావుకు కీలక బాధ్యతలు అప్పగించటంపై ఆనందం వ్యక్తం చేశారు. శ్రీనివాసరావును జేసీఎస్ కన్వీనర్ వైఎస్‌వీ శివరావు, పార్టీ నాయకులు గోపి, సాయిరాంలు కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. తూర్పుకాపు యువత గౌరవాధ్యక్షుడు అట్టాడ రామకృష్ణ, ఉత్తరవెల్లి శ్రీను, నగమణికృష్ణ, కాకర్ల చంద్రరావు, పచ్చిపులుసు సుజన్, దుర్గారావు తదితరులు గుడిదేశికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

సిబ్బంది సంక్షేమానికి కృషి



పెట్రోల్ బంక్ సిబ్బందికి యూనిఫామ్, వేతన బోనస్ అందించిన ఎస్పీ

ఏలూరు టౌన్: ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివకిషోర్ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి జిల్లాలో పోలీస్ సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేస్తూ కీలకమైన చర్యలు చేపట్టారు. పోలీస్ సిబ్బందితోపాటు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంకులోని సిబ్బంది విషయంలోనూ ఉదారత చాటుకున్నారు. పెట్రోల్ బంకు సిబ్బందికి ఒక నెల వేతనాన్ని బోనస్‌గా ఇవ్వటంతోపాటు యూనిఫామ్‌ను స్వయంగా అందించారు. గతంలో ఎన్నడూ పోలీస్ ఉన్నతాధికారులను కలిసే అవకాశం లభించలేదని, తమ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఒక నెల వేతన బోనస్, యూనిఫామ్ ఇవ్వటం సంతోషంగా ఉందని సిబ్బంది తెలిపారు. ఏఆర్ ఆర్ఐ పవన్‌కుమార్, ఏఆర్ ఎస్ఐ రవీంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

'అభయ'పై అవగాహన



అభయ వాహనం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై క్రాంతి ప్రియ

ఏలూరు టౌన్: జిల్లాలో మహిళలు, బాలికలు, విద్యార్థినులు, వృద్ధుల రక్షణకు ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివకిషోర్ ప్రత్యేక చొరవతో అభయ పోలీస్ రక్షక దళాన్ని ఏర్పాటు చేశారు. ఏలూరు డీఎస్పీ డీ.శ్రావణ్‌కుమార్ పర్యవేక్షణలో ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ సీఐ ఎం సుబ్బారావు, ఎస్సై క్రాంతిప్రియ ఆధ్వర్యంలో అభయ పోలీస్ రక్షక దళం స్కూల్స్, కాలేజీలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్స్, రద్దీ ప్రాంతాల్లో బాలికలు, యువతులు, మహిళలకు రక్షణగా నిలుస్తున్నారు. ఇదే తరహాలో జిల్లా వ్యాప్తంగా అభయ రక్షక దళంపై ప్రజలకు అవగాహన కల్పించటంతోపాటు, సామాజిక దురాచారాలను రూపుమాపేందుకు ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు చర్యలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా అభయ చైతన్య రథంపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్క్రీన్‌పై సైబర్ నేరాలు, బాలిక వివాహాలు, సాంఘిక దురాచారాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు దృశ్యరూపంలో వివరిస్తూ అవగాహన కల్పిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో టోల్‌ఫ్రీ నెంబర్లు డయల్ 100 లేదా 112కు కాల్ చేయాలని సూచిస్తున్నారు. ఎస్పీ వాట్సాప్ నెంబర్ 95503 51100కు ఏదైనా సమాచారం ఇవ్వచ్చని, వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్సై క్రాంతిప్రియ తెలిపారు.

నేడు యోగి వేమన జయంతి

ఏలూరు(మెట్రో) : యోగి వేమన జయంతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. జిల్లా కలెక్టరేట్ గౌతమి సమావేశ మందిరంలో ఆదివారం ఉదయం 9.30 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhawan, Dabagardens, Visakhapatnam-530020

Case No.: OA 771/2022

Summons by way of Paper Publication under Sub-Section (4) of Section 19 of the Act, read with Sub -Rule (2A) of Rule 5 of the Debts Recovery Tribunal (Procedures) Rules, 1993

Union Bank of India, Pulla Branch
Vs
Mr.Devarapalli Kiran Kumar & 3 Others

To,
Defendant No.3: Sri Penumatsa V K S S H Subbu Raju, S/o Rama Krishna Raju, Santhi Nagar, 6th Lane, Eluru, West Godavari District-534002
Defendant No.4: Sri Nallamilli Venkata Bala Adinarayana Reddy, S/o Venkata Narayana Reddy, D.No.26-1-15, Flat No.101, Satyam Residency, Kambalapeta, Rajahmundry, East Godavari District.

Whereas, O.A.No.771/2022 was listed before the Hon"ble Presiding Officer/Registrar on 07-02-2025.

Whereas this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.56,82,863-25 Ps** (Application along with copies of documents etc., annexed)

In accordance with sub-section (4) of section 19 of the Act, you the defendants are directed as under :-

(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of this business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicatnt and to appear before Presiding Officer on **07-02-2025 at 10.30 A.M** failing which the application shall be heard and decided in your absence.

Given under my hand and seal of the Tribunal on this 20th day of December, 2024.

Signature of the Officer
Authorized to issue summons